01ATP03.qxd:01ATP03.qxd 04/10/22 10:55 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 04 అక్టోబర్ 2022 పేజీలు : 04


# మహిళలకు రూ. 78 కోట్ల చేయూత..!

- అతివలకు ఆర్థిక భరోసానిస్తున్న చేయూత పథకం
- మూడు విడతల్లో 12,564 మందికి లబ్ధి



పెద్దవడుగూరు మహిళలకు చేయూత చెక్కును పంపిణీ



చేయూత పంపిణీకి పెద్ద ఎత్తున హాజరైన మహిళలు

**తాడిపత్రి, ప్రభాతవార్త**

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతోనే ప్రభుత్వం వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టిందని, 39 నెలల్లో నియోజకవర్గంలోని 12,564 మంది మహిళలకు నేరుగా వారి ఖాతాల్లో రూ. 78.496 కోట్లు తమ ప్రభుత్వం జమచేసిందని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యాడికి, పెద్దవడుగూరు మండలాల్లో వీరిద్దరూ కలసి శుక్రవారం చేయూత పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మూడో విడతలో భాగంగా ప్రస్తుతం 14,428 మంది మహిళలకు రూ. 27.05 కోట్లు జమయిందని వారు వివరించారు.

**అర్హతే ప్రామాణికంగా..!**

45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసుగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు అర్హతే ప్రామాణికంగా ప్రతి ఏడాది ఒక్కో మహిళకు రూ. 18,500 లు ఆర్థిక చేయూతనందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్థిక సాయమందించడంతో పాటు జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ అతివలకు అండగా నిలుస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మొదటి ఏడాది 14,872 మంది మహిళలకు రూ. 27.88 కోట్లు, రెండో విడతలో రూ. 12,556 మంది మహిళలకు రూ. 23.55 కోట్లు, మూడో విడతలో రూ. 14,428 మందికి రూ. 27.05 కోట్లు వంతున క్రమం తప్పకుడా చేయూత నందిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. 60 ఏళ్లు నిండిన అర్హులైన వారికి వైఎస్సార్ పింఛను కానుకనందిస్తున్నామని ఆయన అన్నారు.

**పూర్తి స్వేచ్ఛ..!**

వైఎస్సార్ చేయూత ద్వారా అందే డబ్బును పూర్తి స్వేచ్ఛతో ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తూ, ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారులైన మహిళల బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆర్థిక చేయూతను చిన్న, మధ్య తరహా వ్యాపారాలను నడుపు కోవడానికి, మరే ఇతర అవసరాలకు గాని, జీవనోపాధులకు గాని పూర్తిగా ప్రభుత్వం వెసలుబాటు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్నా హామీలలో 98.44 శాతం అమలు చేసిన చూపించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా, ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా తాము పనిస్తున్నామని ఆయన వివరించారు. పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ అవి ఏ మేరకు అందాయనే సమాచార సేకరణకు గడప గడపకు వస్తున్న ప్రభుత్వం తమదేనని ఆయన తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి గురించి తెలుసుకుంటామని పెద్దారెడ్డి వివరించారు.

# ఓ ఉద్యోగి కనుసన్నల్లో ఆ ఐసిడిఎస్ ప్రాజెక్ట్

- 25 సంవత్సరాలుగా ఇక్కడే తిష్టవేసిన ఆ ఉద్యోగి
- మరొక ఉద్యోగిని ఇక్కడ విధులకు రానివ్వడు ఈ ఉద్యోగి పనిచేయడు
- రెండేళ్లుగా ముగ్గురు మినీ కార్యకర్తలకు ఒక ఆయాకు జీత భత్యాలు చేయని వైనం
- పెండింగ్‌లో 30 మందికి రెండు నెలలు జీతాలు
- ఇదేమని ప్రశ్నిస్తే మరోనెల జీతం కట్
- రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలలో మునిగి తేలుతున్న ఆ ఉద్యోగి



కదిరి టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

**సత్యసాయి జిల్లాలోని ఓ సబ్ డివిజన్ పరిధిలోని ఒ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆ ఉద్యోగి కనుసన్నల్లో నడుస్తోందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. గత 25 సంవత్సరాలుగా తూర్పు వదిలితే పడమర, పడమర వదిలితే తూర్పు ప్రాజెక్టులలోనే తిష్టవేసుకుని తన ఉద్యోగ విధులను యదేశ్చగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.**

ఈ ప్రాజెక్టులో ఒక జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు ఇక్కడికి ఎవరినైనా ఉద్యోగ నిమిత్తం బదిలీ చేస్తే అక్కడికి జాయినింగ్ కావడానికి వేళ్లే ఉద్యోగికి సదరు ఇక్కడ పనిచేస్తున్న చిరుద్యోగి చుక్కలు చూపించి బెంబేలు ఎత్తిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు నెలలుగా ఆప్రాజెక్టు పరిధిలో పనిచేసే 30 మంది కార్యకర్తలకు రెండు నెలల జీతాలు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. మరో ముగ్గురు మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఒక ఆయాకు రెండు సంవత్సరాలుగా జీతభత్యాలు మంజూరు కాలేదు. తమకు జీతాలు రాలేదని సంబంధిత ఉద్యోగిని పలుమార్లు అడిగినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాక తనకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జీతాల కోసం నిలదీస్తే రెండు మూడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి ఐఎఫ్ఎస్ కోడ్ లేదంటూ పొంతన లేని సమాధానాలు చెప్పి వారిని మభ్యపెడుతున్నట్లు తెలిసింది. ఒక వేళ వారు తిరగబడితే మరో నెల జీతం కూడా కట్ చేస్తానంటూ బెదించినట్లు తెలిసింది. వాస్తవానికి సదరు ఉద్యోగి ఆ ప్రాజెక్టులో కూరగాయాలు, గ్యాస్, అద్దెబిల్లులు, టిఏలు, కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ బిల్లులు మొత్తం విధులు సదరు ఉద్యోగి చేయాల్సి ఉంది. అయితే ఇందులో మరో కొసమెరుపు ఏంటంటే గత రెండు సంవత్సరాలుగా యుడిపే రిజిష్టర్(ఆర్థిక లావాదేవీలు) సంబంధించి మొత్తం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రిజిష్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాల్సి ఉంటుంది. అయితే ఇందుకు బిన్నంగా ఆ రిజిష్టర్‌ను ఇంత వరకూ ముట్టుకోలేదంటే సదరు ఉద్యోగి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతనిని మరో డివిజన్‌కు బదిలీ చేసినప్పటికి డెప్యూటేషన్ పేరిటి తిష్టవేసి తన హాల్‌చల్‌ను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. కర్నూలు ఆర్జెడి కార్యాలయం నుండి ఏ ఉద్యోగి రావాలన్నా జంకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎవరైనా నియమ నిబంధనలు తెలసిన వ్యక్తులు ఇతన్ని నిలదీస్తే నాకేమి సంబంధంలేదు గాడిద చాకిరీ చేస్తున్నానంటూ అదనపు భారాన్ని మోస్తున్నానంటూ దాటవేత అవలంబించి పలువురిని మభ్యపెడుతున్నట్లు తెలుస్తోంది. ఇతను చేయాల్సిన పనులను పూర్తిగా విస్మరించి రియల్‌ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలలో మునిగి తేలుతున్నట్లు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇతన్ని ఈ ప్రాజెక్టు నుంచి బదిలీ చేసి మరి కొందరి ఉద్యోగులను కేటాయించాలని పలువురు కోరుతునా న్నరు.

# బాధిత కుటుంబాలకు భరోసా

- అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



మదన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**శింగనమల, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన కల్లుమడి గ్రామానికి చెందిన మధన్‌మోహన్‌రెడ్డి కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర పాఠశాల విద్యానియంత్రణ కమిటీ సీఈఓ ఆలూరు సాంబశివారెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల మండల పరిధిలోనిచిన్న



వైకాపా కన్వీనర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

జలాలపురం గ్రామంలో ఘర్షణలో గాయపడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పట్నం నగేష్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా కల్పించారు. వీరి వెంట సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, డా.ఆలూరు రమణారెడ్డి ఎరిస్వామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివశంకర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే వైసీపీ విధానం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేర్చాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిదే..!
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే వైసిపి విధానం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ పంచాయితీలో సోమవారం స్థానిక సర్పంచు ఉదయ్‌తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలందరికీ మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాలు హామీలన్నింటినీ మూడేళ్ల పాలనలోనే 96 శాతానికిపైగా అమలు చేశారన్నారు. నేడు ఏ గడప వద్దకు వెళ్తున్నా తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందంగా చెబుతు న్నారన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. 3 ఏళ్ల పాలనలోనే అనంతపురం రూరల్ పంచాయితీలో రూ.14 కోట్లు పైబడిన ఖర్చు చేసి అభివృద్ధి చేయడమే ఇందుకు నిదర్శన మన్నారు. ఇదే సందర్భంలో ఇంకా మిగిలిన సమస్యలను కూడా దశల వారీగా త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా కల్పించారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఇంకా ఏమైనా అర్హులకు సంక్షేమ పథకాలు అందకుంటే వారికి అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, వార్డు వాలెంటీర్లదేనని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ, రజక కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, ఎంపిటిసి నగేష్, ఉప సర్పంచు సుమిత్ర, వైసీపీ సీనియర్ నేతలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, పోతులయ్య, నాగార్జునరెడ్డి, కార్పోరేటర్ సంపంగి రామాంజి నేయులు, నాయకులు సుధాకర్‌రెడ్డి, దివాన్జి, నాగేంద్ర, గోవిందు, కొర్రపాడు హుస్సేన్‌పీరా, దేవాంగన్ రామయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

# సత్యసాయి సన్నిధిలో ఆయుధపూజ మహోత్సవం











- కన్నులపండువగా దసరా ఉత్సవాలు

**పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయంలో దసర పర్వదిన వేడుకలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. సోమవారం సాయికుల్వంత్ సభామందిరంలో ఆశేష భక్తుల నడుమ విశేషమైన ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భగవాన్ బాబా స్వర్ణ రథాన్ని ఆయన వినియోగించిన కార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆయుధ పూజ మహోత్సవం నిర్వహించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ట్రస్ట్ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవీ శరన్నవరాత్రులను భక్తిభావంతో నిర్వహిస్తూ, లోకకల్యాణార్థం వేదపురుష సప్తాహ జ్ఞాన యజ్ఞం పూర్ణ చంద్ర ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు. దసరా పర్వదిన శోభతో ప్రశాంతి నిలయం ఆలరారుతోంది. ఆశేషభక్తజనంతో పుట్టపర్తి పులికించిపోతోంది. తమ ఆరాధ్యదైవం భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో దరసరా మహోత్సవాలను భక్తులు ఘనంగాజరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి విద్యార్థులు వేదపఠనం భక్తిగేయాల పనులు,సాంస్కృతిక కార్య్కమాలతో భక్తజనాన్ని మంత్రిముగ్ధుల్ని చేస్తున్నారు.

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆయుధ పూజ సందర్భంగా దసరా ఉత్సవాల దృశ్యమాలిక

02ATP27.qxd:02ATP27.qxd 04/10/22 10:34 PM Page 1



## కార్మికులకు నిత్యావసరసరుకులు పంపిణీ


కార్మికులకు నిత్యావసరాలు అందిస్తున్న స్వరూపారెడ్డి

హిందూపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపాలిటీ 21వవార్డులోని పారిశుద్ధ్య కార్మికులకు వార్డు కౌన్సిలర్ మారుతిరెడ్డి సతీమణి స్వరూపారెడ్డి నిత్యావసరసరుకులు అందచేశారు. దసరా పండుగను పురస్కరించుకుని వార్డులోని పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరసరుకులతో పాటు నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య


సుప్రియ (ఫైల్‌ఫోటో)

హిందూపురం టౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపాలిటీ 1వవార్డు అధికారపార్టీ కౌన్సిలర్ మల్లికార్జున కుమార్తె సుప్రియ (24) సోమవారం ఉదయం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఒకటవ పట్టణ సిఐ ఇస్మాయిల్ తెలిపిన వివరాల మేరకు సుప్రియ ఇటీవలే ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రవేశపరీక్ష వ్రాసింది. అయితే పిజిలో తనకు సీటు దక్కదేమోనన్న అనుమానంతో యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తమ కుమార్తె విగతజీవిలా పడి వుండడాన్ని గమనించిన తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



లేపాక్షి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో వెలసిన దుర్గాదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేషంగా పూలు నిర్వహించారు. ఆంధ్ర, కర్నాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు లేపాక్షికి చెందిన కరెప్పగారి జయరామప్ప, భాగ్యమ్మ దంపతులు, కుటుంబసభ్యులు ప్రసాద వితరణ గావించారు. వారికి ఆలయం తరుపున కార్యనిర్వహణాధికారి కృతజ్ఞతలు తెలియచేశారు.

## బోర్ల నుంచి ఉబికి వస్తున్న నీరు


బోర్లలో ఉబికి వస్తున్న నీరు

శెట్టూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త : మండలంలో గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు సంతోషపడాలో బాధపడాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. వర్షాలు భారీగా కురుస్తుండటంతో బూగర్భ జలాలు పైపైకి వస్తున్నాయి. దీనిని చూస్తూ రైతులు సంతోషపడుతున్నారు. 300, 400 అడుగుల బోర్లు వేస్తున్న కూడా చుక్క నీరు పడని కరువు సీమలో నేడు భూగర్భ జలాలు అమాంతం పైకి వస్తుండటంతో రైతులు ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. కాఈన అదే భారీ వర్షానికి చేతికొచ్చినపంట అమాంతం నీళ్లలోతడిసి పనికిరాకుండా పోవడంతో రైతులకు కన్నీళ్లు కూడా వస్తున్నాయి. ఎలాగైతేనేమి బోరు బావుల నుంచి నీళ్లు బయటికి వస్తుండటంతో ఈ పంట కాకపోతే మరొక పంటైనా వేసుకుని బతకగలను అన్న ధైర్యం మాత్రం రైతులకు సమకూర్చుకుంది.

## టిడిపి అధినేత చంద్రబాబును కలసిన దొడగట్ట నారాయణ

### -పాదయాత్రకు పదేళ్లు నిండిన సందర్భంగా ధన్యవాదాలు


పాదయాత్రకు పదేళ్లు పూర్తీ అయిన సందర్భంగా అభినందిస్తున్న కళ్యాణదుర్గం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వస్తున్నా ..మీ..కోసమంటూ 63 సంవత్సరాల వయస్సులో రాష్ట్రవ్యాప్తంగా 2817 కిలోమీటర్ల పాదయాత్ర సాగించి, ప్రజల బాధలు, భావాలు కనుగొని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించి, అభివృద్దిని పరుగులు పెట్టించిన కార్యక్రమానికి పదేళ్లు పూర్తీ అయిన సందర్భంగా కళ్యాణదుర్గం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ హైద్రాబాదులో అధినేతను కలుసుకుని నాటి స్పూర్తి నేటికి అదర్శంగా ఉందని అభినందనలు తెలిపారు. తన కృషిని గుర్తుంచుకుని ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చినందుకు అభినందిస్తూనే కార్యకర్తలు తనకు వెన్నంటి ఉన్నంతకాలం ప్రజల కోసం పార్టీ కోసం అలుపెరగని పోరాటం సాగిస్తూనే ఉంటానని, పార్టీకి కార్యకర్తలే బలమని పేర్కొన్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునేందుకు విభేదాలు విడనాడి సమిష్టిగా పనిచేయాల్సి ఉంటుందని సూచించినట్లు సమాచారం.

## మాజీ మంత్రి కాలవకు మండల నాయకులు కృతజ్ఞతలు


గజ మాలతో సత్కరిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని శ్రీధరఘట్ట గ్రామంలోగల బిసి యువకుడికి తెలుగు దేశం పార్టీ ప్రాధాన్యత కల్పించి బిసి సాధికార నగర జిల్లా అధ్యక్షులుగా శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన రవిచంద్రకు అవకాశం కల్పించడం పట్ల తెలుగు దేశం పార్టీ మండల నాయకులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవిచంద్ర మాట్లాడుతూ.. టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కమిటీ ఎంపిక చేసి అందులో శ్రీధరఘట్ట గ్రామ వాసి అనిల్, వెంకటరమణ, వారితోపాటు మరికొంత మందికి అవకాశం కల్పించారని, యువకులను ప్రోత్సహిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న అన్నగారికి మండలం తరుపున మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం రైతు అధ్యక్షులు వెంకటేషులు, మండల యువ రైతు నాయకులు రాము, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, గోరంట్ల వెంకటేషులు, మోహన్, వారితోపాటు టీడీపీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు స్పందన కార్యక్రమం

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ సారి మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం దుర్గాష్టమి కారణంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిందని, కావున మంగళవారం యధావిధిగా ఉదయం 09:00 గంటలకు స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చుకునే ప్రజలు ఈవిషయం గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలను తప్పక పాటించాలని, అధికారులు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.

## శిలాఫలకం వేశారు రోడ్డువేయడం మరిచారు

- రెండున్నర సంవత్సరాలు గడిచినా మెదలు పెట్టని పనులు
- గుంతల మయమైన రోడ్డు - ఎట్టకేలకు సర్పంచ్ చొరవతో గుంతలకు మట్టి - పెరిగిన రద్దీతో అవస్థలు పడుతున్న ప్రజలు


శిలాఫలకం దృశ్యం,మట్టితోలిస్తున్న సర్పంచ్

బ్రహ్మసముద్రం అక్టోబర్ 03 ప్రభాతవార్త,: మండలంలోని పోలేపల్లి గ్రామం నుండి కుడికాలువపై భైరవానితిప్ప ప్రాజెక్ట్ వరకు జనవరి 2020లో ఇప్పటి మంత్రి ఉషాశ్రీచరణ్ 3 కోట్లా 43 లక్షలతో శంకుస్థాపన చేసిన తారురోడ్డు పనులు రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందాగా తయారయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి,గడిచిన 60 రోజులుగా భైరవానితిప్ప ప్రాజెక్టుకు కర్నాటక నుండి వరదవచ్చి వేదావతి అదృతంగా ప్రవహిస్తుండటంతో వేపులపర్తి దగ్గర రాయదుర్గంకు వెళ్ళేదారి పూర్తిగా పాడైపోయింది ఉన్నఒక్క దారి పోలేపల్లి మీదుగా బీటి ప్రాజెక్ట్‌మీదనుండి రాయదుర్గంకు వెళ్ళాల్సిన పరిస్థితి ఎర్పడించి దీనికి తోడు ప్రాజెక్ట్‌కు చాలా సంవత్సరాల తరువాత నీరుచేరి క్రస్ట్‌గేట్లుద్వారా 60 రోజులుగా నీరు వేదావతిలోకి వదలడంతో ఈ కన్నులపండుగను చూడటానికి సందర్శకుల తాకిడి ఎక్కువకావడంతో అధిక వర్షాలకు కుడికాలువ పైవున్న దారి గుంతలమయం అయిందని వచ్చివెళ్ళె సందర్శకులనుండి విమర్శలు వినిపిస్తున్నాయి.శిలాఫథకం వేశారు రోడ్డువేయడం మరిచారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.విమర్శలువిన్న సర్పంచ్ శెట్టిగారి మంజునాథ సోమవారం ట్రాక్టర్‌లతో గుంతలు పూడ్చాడానికి ముందడుగు వేయడంతో కొంతమేర ఉపశమనం కలిగించిన సర్పంచ్‌కు పలువురు ధన్యవాదాలు తెలిపారు ఉప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ప్రజల ఇబ్బందులపై దృష్టిసారిస్తారా వేచిచూడాలి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## డెంగ్యూ మలేరియాపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలోని సచివాలయంలో సోమవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపలాల్ నాయక్ డెంగ్యూ మలేరియాపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలోని వీధుల్లో నీరు నిల్వ ఉండరాదని, వారివారి ఇంటి సమీపంలోని నీరు నిల్వ ఉన్న చోట వెంటనే తొలగించాలన్నారు. వర్షాలు కురుస్తుండటం వల్ల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని నీరు నిల్వ ఉన్న చోట దోమలు చేరి అవి కాటువేస్తే డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అందుకోసం సాయంత్రం వారివారి ఇళ్లల్లో వేపాకు పొగ వేసుకుని, దోమలను తరిమితే డెంగ్యూ, మలేరియాను కూడా తరలించినట్లు వారు తెలిపారు. ఉద్దేహాళ్ సబ్ సెంటర్ సిబ్బంది గ్రామల్లోని వీధుల్లో మురికి కాల్వల్లో నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్‌తోపాటు యాంటీలార్వా స్ప్రే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచుకవిత, హెచ్‌ఎస్‌యుగంధర్,రుక్మిణి, పంచాయితీ కార్యదర్శి మహ్మద్ బాషా, విఆర్ఓ యుగంధర్, మాజీ సర్పంచు కోటేశ్వర్‌రెడ్డి, హెచ్ఎ గోవర్ధన్, ఆశావర్కర్లు లక్ష్మి, వీరమ్మ, హారిత, లక్ష్మి, వారితోపాటు వైకెపి సిబ్బంది, గ్రామ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్శిటీకి ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలి

### -మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి
### -టిడిపి కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు


తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాత వార్త : విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్‌టిఆర్ పేరును తొలగించడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్ప రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు వ్యతిరేకిస్తున్నారని, ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ వై.ఎస్, రాజశేఖర్‌రెడ్డి పేరును కొత్తగా ప్రారంభించే ఏ సంస్థకైనా పెడితే తమకు అభ్యంతరం లేదని, అయితే మహానేత పేరును తొలగించడమే దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయకూడదని పోలీసులు పోలీస్ యాక్ట్ -30 పెట్టారా..? అని ప్రశ్నించారు. చట్టం అందరికీ వర్తించాలిగాని కేవలం తెలుగుదేశం పార్టీ వారికి మాత్రమే వర్తిస్తుందన్నట్లు పోలీసులు వ్యవహరిస్తున్నతీరు తీవ్ర అక్షేపనీయమన్నారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి హోదాలో ఉషశ్రీచరణ్ గడప,గడపకు మన ప్రభుత్వమని వందల మందిని వెంటేసుకుని తిరుగుతుంటే చట్టం వర్తించదా..? అంటూ ప్రశ్నించారు. తాము టిడిపి కార్యాలయం ముందు ధర్నా చేస్తుంటే కూడా అడ్డుకుంటున్నారని, ఈరోజు వచ్చి ఉంటే పోలీసులను నిలదీసి ఉండేవారమన్నారు. ఈ కార్యక్రమంలోయోరేపల్లి మల్లికార్జున, శివశంకర్, డి.ఎస్. మూర్తి,గోల్ల వెంకటేశులు,మల్లిపల్లి నారాయణ, కొల్లాపురప్ప, తిప్పేస్వామి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న గవర్నర్ రాక

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఈ నెల 05వ తేదిన శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్ ఉదయం 09:40 గంటలకు రాజ్‌భవన్ నుండి బయలుదేరి ఉదయం 10:00 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేసుకుంటారని, అక్కడి నుండి ఉదయం 11:00 గంటలకు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకొని 10 నిమిషాల తరువాత బయలుదేరి 11:30 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ అతిథి గృహం చేరుకుంటారని, అటు పిమ్మట 11:45 గంటలకు సాయికుల్వంత్ సభామందిరంలో భగవాన్ సత్యసాయి బాబామహాసమాధిని దర్శించుకోనున్నట్లు తెలియజేశారు. 12:00 గంటలకు శ్రీసత్యసాయి ఇంటర్నేషనల్ ఫర్ స్పోర్ట్స్ సెంటర్ చేరుకొని ప్రపంచఅంతరిక్ష వారోత్సవాలలో భాగంగా స్పెస్ అండ్ సస్టెనిబిలిటీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం 1:00లకు శాంతిభవన్ అతిథి గృహం చేరుకొని భోజనం చేసి విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలియజేశారు. అనంతరం 02:30 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని అక్కడి నుండి గన్నవరం విమానాశ్రయంకు తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు.

## శ్రీ కాళరాత్రి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి



కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అలయంలో వెలసిన అమ్మవారు దశరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ కాళరాత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అలయ పూజారులు అమ్మవారిని ప్రత్యేక పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం ద్వాదశ హారతులు, మహామంగళహారతులు, తీర్థప్రసాద వినియోగం చేసారు.

## శ్రీ విజయదుర్గ అలంకారంతో నవరాత్రి పూజలందరుకున్న శ్రీ సద్గురు పార్వతీదేవి


విజయదుర్గ అలంకారంతో శ్రీ సద్గురు పార్వతీదేవికి నవరాత్రి వ్రతపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ సద్గురు అన్వరానందబాబు అశ్రమంలో సోమవారం శ్రీ విజయదుర్గ అలంకారంతో శ్రీ సద్గురు పార్వతీదేవిని మైసూరు సర్వధర్మ అశ్రమ పీఠాధిపతి శ్రీ మమతమ్మ అమ్మవారి సమక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా మండపంలో ప్రత్యేక అలంకరణలతో భక్తి శ్రద్దలతో దీక్షాపరులైన శిష్యభక్తాదులు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా పూజలో కూర్చున్న దంపతులు నవరాత్రి వ్రతపూజా విధానానికి అనుగుణంగా శ్రీ విజయదుర్గ అమ్మవారికి వివిధ పుష్పాలతోనూ, పూజా వస్తువులతోనూ, అభరణాలతోనూ వేదమంత్రోఛ్చారణలకు అనుగుణంగా అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తి పారవశ్యంతో అమ్మవారి భజనలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారుతులు ఇచ్చి భక్తులకు తీర్థ,ప్రసాద వినియోగంతో పాటు అన్నదానం చేసారు.

## పారిశుద్ధ్య కార్మికులు విధులు వెలకట్టలేనివి

### - మున్సిపల్ ఛైర్మన్ లింగం నిర్మల


కార్మికులకు యూనిఫారం, టవాలు, చీరలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల

ధర్మవరం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికుల విధులు వెలకట్టలేనివని పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించుటలో కీలక పాత్రను వహిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల పేర్కొన్నారు. ఈసందర్భంగా సోమవారం ధర్మవరం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్‌కార్యాల నిధులతోరెండు సంవత్సరాలకు గాను 44 మంది కార్మికులకు యూనిఫారం, టవాలు,చీరలను మున్సిపల్ చైర్మన్‌తోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అనునిత్యం కృషి చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్యానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు మహబూబ్‌బాషా, లోకేష్, మాజీ కౌన్సిలర్ ఉడుమల రామచంద్ర, మేస్త్రీలు నాగరాజు, ఆంజినేయులు, నరసింహులు, సచివాలయ శానిటరీ కార్యదర్శిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి



తాడిమర్రి, అక్టోబర్ 3 ప్రభాతవార్త దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గాష్టమిని పురస్కరించుకుని తాడిమర్రి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహించారు. అమ్మవారు మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి దుర్గాదేవి అలంకరణలో అమ్మవారిని దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఆర్యవైశ్యులు, స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, దుర్గాదేవి అష్టోత్తర నామావలి పటించి మంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, యువజన సంఘం సభ్యులు వాసవి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ

బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త


పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిటిసి నీలూరు పద్మావతి ఈశ్వర్ ఆధ్వర్యంలో బుక్కపట్నం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలూరు పద్మావతి ఈశ్వర్ మాట్లాడుతూ దసర పర్వదినాన్ని అందరితో పాటు కార్మికులు ఆనందంగా జరుపుకోవాలన్న తలంపుతో తమ వంతు సహాయంగా నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా దసర పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రత్నాకరం పార్వతి, పతంజలి, చిట్రనారాయణ స్వామి, అగ్రహారం బాబు, నాగభూషణ, గొర్లరాము తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో కళాశాలలు తెరిస్తే సహించేది లేదు

### -ఎస్‌సిపిసిఆర్ సభ్యులు సీతారాం

శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 02వ తేది నుండి 09వ తేది వరకు సత్యసాయి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న వివిధ యాజమాన్యాలు జూనియర్ కళాశాలు దసర సెలవును యధావిధిగా పాటించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ (ఎస్‌సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ గొండు సీతారం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్ఐలకు ఈ సెలవుల అమలుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు సారథ్యంలో ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏ కళాశాలకు ప్రభుత్వం నుండి ప్రత్యేక మినహాయింపు ఉండదని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు కమీషన్ దృష్టికి వస్తే ఉపేక్షించకుండా కళాశాలల అనుమతులను రద్దుచేసేలా సిఫార్సు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆధారాలతో సమాచారం అందింతే ఆయా జిల్లాల ఇంటర్మీడియట్ ఆర్ఐఒల దృష్టికి తీసుకెళ్ళాలని, ఇలాంటి కళాశాలపై రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ ప్రత్యేక దృష్టితో గమనిస్తున్నదన్నారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడానికి ఆయా జిల్లాల అధికార యంత్రాంగాలకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నామని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమఫిర్యాదులను నేరుగా apscpcr2018@gmail.com మేయిల్ చేస్తే త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు.

## చేనేతలందరూ ఐకమత్యం అయినపుడే రాజకీయ,ఆర్థిక,సామాజిన న్యాయం

### -మల్లిపల్లి, రాయదుర్గం శ్రీ చౌడేశ్వరీదేవి అలయాల అభివృద్దికి రూ.5లక్షల చొప్పున విరాళం


చండీయాగంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న తొగలవీరక్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు దంపతులు




కళ్యాణదుర్గం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : తొగటవీరక్షత్రియ వంశోద్భవులందరూ ఐక్యమత్యంగా ఉంటనే సమస్యలను అధిగమించి అభివృద్ధివైపు వయనించేందువీలు కలుగుతుందని, అందుకే రాష్ట్రంలో తొగట వీరక్షత్రియుల ఐక్యమత్యంతో పాటు రాష్ట్ర పర్యటన సాగించి చేనేతలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తొగటవీరక్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయప్రసాద్ పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీ దేవి, రాయదుర్గం నేసేపేటలోని శ్రీ చౌడేశ్వరీదేవి అలయాలను సతీసమేతం గా దర్శించి, ఛండీయాగాల్లో పాల్గొని పూర్ణాహుతి ఇవ్వడంతో పాటు శ్రీ దుర్గాదేవి అమ్మవారి అలంకరణలతో దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రజనాభాలో 20శాతం చేనేతలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదగడానికి సరైన ప్రోత్సాహం లభించడం లేదని, అందుకే చేనేతలో ఉన్న 18 కులాల ఐకమత్యం కోసం కృషిచేస్తున్నామని, రానున్న రోజుల్లో రాజకీయంగా కూడా ఎదగడానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో చేనేతలు పోటీ చేసేందుకు జనాభా ప్రాతిపదిక తగినన్ని సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి, రాయదుర్గం నేసేపేటలోని శ్రీ చౌడేశ్వరీదేవి అలయాల అభివృద్దికి రూ.5లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మల్లిపల్లి దేవాలయ అవరణలో మొక్కను నాటి పర్యావరాణా న్ని రక్షించేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అలయ దర్మకర్తలు ఓబలేశప్ప అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయప్రసాద్ దంపతులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఓబలేశు,కందే ప్రకాష్‌బాబు, చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు కందే లింగప్రసాద్; విశ్రాంత ఉపన్యాసకులు బళ్లారి వెంకటేశులు, జిల్లా నాయకులు బండి శ్రీనివాసులు, రాయదుర్గం మద్దిలేటి ప్రభాకర్, కృష్ణమూర్తి, రామకృష్ణ, నాగరాజు, హనుమంతు, గట్టు శ్రీరాములు, లోకేష్ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఒరిస్సా బాలునికి అంత్యక్రియలు



బాలుడి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెలుతున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి అనారోగ్య కారణంగా బాలుడు మృతి చెందడంతో వారి స్వస్థలానికి తీసుకెళ్ళే శక్తి లేక హృదయ విదారక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారిని ఓదార్చిమేమున్నామంటూ ఆత్మబంధువులుగా నిలిచి అంత్యక్రియలు నిర్వహించారు పుట్టపర్తికి చెందిన ఖిద్మత్ ఎ ఖల్క్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు.


స్మశానంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు

వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓంప్రకాష్ బేజ్(4) అనే బాలుడి అనారోగ్యంకారణంగా శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చూపించడానికి తీసుకువచ్చారు. అయితే ఆ బాలుడు సోమవారం ఉదయం మృతి చెందడంతో ఆ బాలుడి మృతదేహాన్ని తమ సొంత ప్రాంతానికి తీసుకెళ్ళే స్థోమత లేక, ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించడానికి చెయ్యిపట్టే వారు లేకపోవడంతో స్థానికుల సూచన మేరకు వారు ఖిద్మత్ ఎ ఖల్క్ వెల్ఫేర్ సొసైటీ వారిని సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన సొసైటీ సభ్యులు షామీర్, షెక్షావలి, షాకీర్, చాంద్, సాదిక్, బాబ్జాన్ తదితరులు వారి వద్దకు చేరుకొని బాలుని మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్ళి వారి సాంప్రదాయ రీతులలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాము పూర్తీ ఉచితంగా తమ సేవలను అందిస్తున్నామని, ఎవరైనా సరే తమను ఫోన్ 9603651517 నెంబర్‌కు సంప్రదించవచ్చని, ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటామన్నారు.

## పుట్టపర్తి శిల్పారామంలో 5నదసరా ఉత్సవాలు

### - సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించండి

### - ఎఓ రమేష్ రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న శిల్పారాం ఎఓ రమేష్ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాల సమాహారం పుట్టపర్తి శిల్పారామం నందు దసర వేడుకలకు వేదికైన అందరికీ ఆహ్వానం పలుకుతోందని పరిపాలన అధికారి రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి శిల్పారామం నందు విలేకరులతో ఆయన మాట్లాడారు. పవిత్రమైన దసర వేడుకలను శిల్పారామంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 05వ తేదిన బుధవారం సాయంత్రం 04:30 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు ప్రత్యేక సాంస్కృతిక నృత్య కళాకారుల కార్యక్రమాలు ఉంటాయని, చిత్తూరుజిల్లా బైరెడ్డిపల్లి కళాతరంగిని బృందం రాజేష్‌బాబు సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లు, నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరౌతున్నట్లు తెలిపారు. ప్రేక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను వీక్షించి ఆనంద పరవశులు కావాలని ఆయన కోరారు.

## పశువులకు భీమా పరిహారం ఇవ్వాలి



డాక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలో మృతి చెందిన పశువులకు భీమా పరిహారం ఇవ్వాలని కోరుతూ సోమవారం గ్రేటర్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మున్నా, రామచంద్రల ఆధ్వర్యంలో పశువైద్యశాల ముందు నిరసన చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రోగాలతో ఆవులు, గేదేలు, గొర్రెలు, మేకలు మృతి చెంది రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మృతి చెందిన పశువులకు భీమా అందచేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రతి పాడిరైతుకు గడ్డిగింజలు, మందులు ఉచితంగా అందచేయాలని డిమాండ్ చేస్తూ పశువైద్యాధికారి ప్రవీణ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, రాజమ్మ, జనార్థన, రాజేశ్వరి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అమడగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఈ నెల 24న జరిగే సిపిఐ పార్టీ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ సమితి డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను స్థానిక జెడ్‌పిహెచ్ పాఠశాల ఆవరణలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975లో సిపిఐ పార్టీ జాతీయ మహాసభలను విజయవంతం చేసిన ఘనత విజయవాడకు చెందిందన్నారు. అన్నదాతల కోసం ఆ రోజుల్లో అండగా నిలిచి వుందని దున్నే వానికి భూమి దక్కాలి అనే నినాదంతో లక్షలాది మందికి లక్షల ఎకరాల పట్టాపాసుపుస్తకాలు పేదలకు చేసే కార్యక్రమంలో ప్రథమస్థానంలో వుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి ఉప్పుపక్కీరప్ప, కార్యకర్తలు శివన్న, రంగయ్య, ఎం.ప్రసాద్, ఎం.రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## 6న నిరాహారదీక్ష



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అమడగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చిన దానిపై నిసనగా ఈ నెల 6వతేదీన టిడిపి ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. ఇందుకు సంబంధించి సభావేదిక ఏర్పాటుపై మండల నాయకులతో చర్చించారు. ఈ సమవేశంలో హిందూపురం పార్లమెంట్ రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధికారప్రతినిధి కాలేనాయక్, మండల ప్రధాన కార్యదర్శి రమణ, కృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, ఐటిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, మాజీ సర్పంచు రవికుమార్, తిరుపాల్, హిందూపురం పార్లమెంట్ రైతు సంఘం అధికారప్రతినిధి రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ.51వేల విరాళం



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న ఎంజి రెడ్డి

తనకల్లు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

తనకల్లు మండలం కనసానివారి పల్లికి చెందిన వ్యాపార వేత్త ఎంజి రెడ్డి వంకపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయం అభివృద్ధి కోసం రూ.51 వేలు విరాళంగా అందించారు. ఆ మొత్తాన్ని తన తండ్రి నరసింహారెడ్డితో సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చేతికి అందజేశారు. రామాలయం అభివృద్ధికి అండగా నిలిచిన ఎంజి రెడ్డికి గ్రామస్తులు, ఆలయాభివృద్ధి కమిటీ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కసాపురంలో శ్రీ కాశీవిశాలక్షి, శీకాశీవిశ్వేశ్వరులకు ప్రత్యేక పూజలు

- వైధిక సాంప్రదాయపద్ధతిన కుమారి శ్రీ సుహాసిని పూజలు



◄ విశేష అలంకరణలో శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరులు

సాంప్రదాయ పద్ధతిన కుమారి శ్రీ సుహాసిని పూజలు ►



గుంతకల్లు, అక్టోబర్ 03 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలో సోమవారం శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు 8వరోజుకు చేరాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చకబృందం, వేదపండితులు సంయుక్తంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలోని శ్రీవార్ల మూలవరులకు విశేష అభిషేకాల అనంతరం అమ్మవారికి విశేష ఆరాధన,లలిత సహస్రనామ త్రిశతి ఖడ్గమాల అష్టోత్తర శతనామావళి కుంకుమార్చనలుతో పాటు మంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజాకార్యక్రమాలను వైధికంగా నిర్వహించారు. తదుపరి సాయంత్రం కార్యక్రమాలలో భాగంగా కుమారి శ్రీ సుహాసిని పూజలతో పాటు కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామంలోని భక్తాదులు పాల్గొన్నారు.

## అగ్రి గోల్డ్ బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ జఖియాఖానంకు వినతి



ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న అగ్రిగోల్డ్ అసోషియేషన్

కదిరి టౌన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త

అధికారం చేపట్టి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకూ అగ్రి గోల్డ్ బాధితుల సమస్య పూర్తిస్థాయిలో తీరలేదంటూ కదిరి మండల అగ్రిగోల్డ్ వెల్ఫేర్ ఆసోషియేషన్ అధ్యక్షుడు అత్తార్ మహబూబ్‌బాష; కార్యదర్శి ఉత్తన్నలు ఎమ్మెల్సీ జఖియాఖానంకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత వరకూ రూ 10, 20 వేలు మాత్రమే అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం తరుపున కొంత మేర చెల్లింపులు జరిగాయన్నారు. రూ 10.50 లక్షల డిపాజిట్ దారులకు మూడున్నర వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తుల విలువ 40 వేల కోట్లకు పైబడి ఉన్నాయన్నారు. ఈ ఆస్థులన్నీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నందున అగ్రిగోల్డ్ బాధితులందరికి డబ్బులు చెల్లించి ఆదుకోవాలని సభ్యులు తాహీర్, సత్యనారాయణ, ఆనంద్‌బాబు ఎమ్మెల్సీని కోరారు.

## ద్విచక్రవాహనాలు ఢీ... ఇద్దరికి తీవ్రగాయాలు





తీవ్రంగా గాయపడిన ద్విచక్రవాహనదారులు

నల్లచెరువు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వాహనల ఛోదకుల పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మండల పరిధిలోని రత్నాలపల్లి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లికి చెందిన ఎంపిటిసి కుమారుడు రాజశేఖర్‌రెడ్డి కదిరి వైపు నుండి తన స్వగ్రామానికి వెళ్తుండగా గుర్రోజువాండ్లపల్లికి చెందిన ఆటో డ్రైవర్ దివాకర్ ఎదరు బదురుగా రావడంతో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిగా 108 వాహనంకు సమాచారం అందించి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విఛారణ చేపట్టం జరిగింది.

## శేషవాహనంపై విహారించిన శ్రీవారు



శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచింతలరాయుడు శేషవాహనంపై ఊరేగుతున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి అర్చకులు మురళిస్వామి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై ఉంచి పురవీధుల్లో మేళతాళాలు, బాణసంచా నడుమ ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మద్యాల లత, సందేపాకుల రమాదేవి, మల్లెల నారాయణమ్మ, శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త మాలపాటి భగీరతమ్మ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవాసవికన్యకాపరమేశ్వరిని దర్శించుకుని రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు

పట్టణంలోని మెయిన్ బజార్ అమ్మవారిశాల లో వెలసిన శ్రీవాసవికన్యకా పరమేశ్వ రిని సోమవారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి దర్శించుకున్నారు. దుర్గాష్టమిని పురస్కరించుకుని ఆయన అమ్మవారిశాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్రనాథ్, బచ్చు సుబ్రమణ్యం, జయవరం అశ్వర్థరంగయ్య, భూమా సుబ్రమణ్యం, వంకదార చిన్నమద్దులేటి, కుల్లూరు శేషఫణిలు రమేష్‌రెడ్డిని సన్మానించారు.

## శ్రీ మలయప్ప సన్నిధిలో...

సాంప్రదాయంగా " బతుకమ్మ సంబరాలు "



శ్రీ మలయప్ప సన్నిధిలో " బతుకమ్మ సంబరాలు " పూజల దృశ్యము

గుంతకల్లు, అక్టోబర్ 03 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలోని రాజేంద్రనగర్ ప్రాంతంలో నిర్మితమైన కలియుగ వైకుంఠధాముడైన శ్రీ మలయప్పస్వామి ( శ్రీ వేంకటేశ్వరస్వామి ) వారి సన్నిధిలో శ్రీ దేవీ నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సాంప్రదాయ పద్ధతిన " బతుకమ్మ సంబరాలు " నిర్వహణతో పాటు " శ్రీ దుర్గా హోమము " కార్యక్రమంను వైధికంగా నిర్వహించారు. తదుపరి సాయంత్రం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాకారోత్సవములో భాగంగా శ్రీస్వామి వార్లను ప్రత్యేక పల్లకిపై విశేష అలంకరణలతో ఉపస్థితింపచేస్తూ సూర్యప్రభ వాహనసేవను వైభవంగా నిర్వహించారు. స్థానిక దేవస్థానంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి తిరుమల దేవస్థానంలో జరుగు దసరా శరన్నవ బ్రహ్మోత్సవాల రీతిన శ్రీవారి సేవా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఈక్రమంలోనే సోమవారం శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వరోజు దేవస్థానం కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక, వేదపండితుల బృందం దేవస్థానంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (శ్రీ మలయప్పస్వామి - శ్రీ శ్రీనివాసుడు), శ్రీగోదాదేవి, శ్రీపద్మావతిదేవి మూలవరులకు విశేష జలాభిషేకాలతో విశేషంగా వివిధ ఆభరణములతో పాటు పుష్పాలంకరణతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సదరు కార్యక్రమాలను విశేషంగా భక్తాదులు పాల్గొని శ్రీవారి బ్రహ్మోత్సవ కార్యక్రమాల సేవా కార్యక్రమాలలో పాల్గొని శ్రీవారి మూలవరులను నేత్రానందకరంగా దర్శించుకుని తమతమ మ్రొక్కులను తీర్చుకున్నారు.

## గడపగడపకు వెళ్లి పథకాలు వివరిస్తూ...

యాడికి, అక్టోబర్ 3 ప్రభాతవార్త



లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యాడికిలో గడపగడపకు వెళ్లి వివరించారు. మళ్లీ సిఎంగా జగన్ రావాలని ఇందుకు తమరు దీవించాలని ప్రజలను కోరారు. స్థానిక ఆసుపత్రికాలనీలో దాదాపు 200 ఇళ్ల వద్దకు వెళ్లి లబ్దిదారులను ఎమ్మెల్యే పలకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అంటూ మరీ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వివిధ పథకాల ద్వారా లక్షలాది రూపాయల ను ఎవరు లబ్ది చేకూరుస్తున్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే కాలనీలోని సమస్యలను కూడా విన్నారు. కాలనీలో ఎక్కువ శాతం ఇళ్ల పట్టాల విషయంపై స్థానికులు ప్రస్తావించగా నిర్భయంగా వుండండి మీకు ఎవరు అడ్డురారు, ఏ అధికారి మీ దగ్గరికి రారు అంటూ ధైర్యం చెప్పారు. విద్యుత్ స్తంభాలు, వాటర్‌సిస్టం ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే స్థానిక బిజెపి నాయకులు గంగాధర్ తదితరులు కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్ బాబు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, అనురాధ, శ్రీరాములు, నాగరాజు, చౌదరి, గుడిపాడు వెంకటరామిరెడ్డి, నాగేష్, సులేమాన్, పాల రామాజులురెడ్డి, శివప్రసాద్, ఇఒ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగ్గరామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త





పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు శ్రీమహిషాసురమర్దినిదేవి గా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్ శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## మహిషాసురమర్దినిదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణం లోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీకన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారు సోమవారం శ్రీమహిషా సురమర్దినిదేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయంత్రం శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకారంతో అమ్మవారిని అల ంకరించారు. పెద్దఎత్తున భక్తులు అమ్మవారిశాలకు చేరుకుని వాసవిమాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్రనాథ్, బచ్చు సుబ్రమణ్యం, జయవరం అశ్వర్థరంగయ్య, భూమా సుబ్రమణ్యం, వంకదార చిన్నమద్దులేటి (రాజ), సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకారంలో కాళికాంబ



పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీదుర్గాదేవిగా వేదమాత గాయత్రి



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేదమాత శ్రీగాయత్రిదేవి అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలోని సంజీవనగర్‌లో వెలసిన శ్రీగాయత్రిమాత ఆలయంలో జె.సి సోదరుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం శారదా మున్సిపల్‌హైస్కూల్ టీచర్ నాగమణి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులు నాగమణిని దీవించారు. ఈ కార్యక్రమంలో యాడికి పట్టణ వాసులు విలేకరి నూర్‌బాష, సోమశేఖర్, నాగరాజు, రామ్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకారంలో చౌడేశ్వరిమాత

యాడికి, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సంతమార్కెట్‌లో వెలసిన శ్రీచౌడేశ్వరిమాత సోమవారం శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## తాడిపత్రి ప్రజల సహకారంతో టౌన్‌బ్యాంకు అభివృద్ధికి పాటుపడదాం

-మున్సిపల్‌చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రజల సహకారంతో పట్టణంలోని టౌన్‌బ్యాంకు అభివృద్ధికి పాటు పడదామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడిపత్రి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకును గుత్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకులో విలీనం చేయాలనుకున్నప్పుడు తాడిపత్రి పట్టణ ప్రముఖుల సహకారంతో కోట్లాది రూపాయల డిపాజిట్లు చేయించి బ్యాంకును నిలబెట్టడం జరిగిందన్నారు. గతంలో వున్న పాలకవర్గ సభ్యులు మంజూరు చేయడం వల్ల బ్యాంకు ఎత్తివేసే పరిస్థితిలో వుండేదని దీనివల్ల ఆర్‌బిఐ వారు గుత్తిటౌన్‌బ్యాంకులో విలీనం చేయాలని ప్రతిపాదన తెచ్చినప్పుడు తాము ముందుకు వచ్చి టౌన్‌బ్యాంకులో కోట్ల రూపాయల డిపాజిట్ చేయించి టౌన్‌బ్యాంకును నిలబెట్టడం జరిగిందన్నారు. ఆర్‌బిఐ అధికారుల విచారణ తరువాత బ్యాంకు నుండి బంగారు రుణాలు ఇవ్వడానికి అంగీకారం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు ఇచ్చిన తరువాత గృహ రుణాలు, చిరువ్యాపారులకు రుణాలు బ్యాంకుల నుండి ఇచ్చి బ్యాంకుకు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. త్వరలో తాడిపత్రి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించి మంచి నాయకత్వాన్ని ఎన్నుకుని బ్యాంకును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్‌చైర్మన్, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు మహమ్మదాబాద్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

అమడగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైకాపా మండల కన్వీనర్ శేషురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. అదేవిధంగా మహమ్మదాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే వైఎస్‌ఆర్ చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. కావునా వైకాపా నాయకులు, కార్యకర్తలు, అక్కచెల్లెమ్మలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్మికులు, కౌన్సిలర్లకు సన్మానం



కార్మికులు, కౌన్సిలర్లను సన్మానించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గాంధీజయంతి సందర్భంగా ప్రకటించిన స్వచ ్ఛత అవార్డులకు కారకులైన కార్మికులతో పాటు కౌన్సిలర్లను సోమవారం స్థానిక మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపాలిటీ భారతదేశస్థాయిలో 184వ ర్యాంకు, రాష్ట్రస్థాయి స్పెషల్‌గ్రేడ్ మున్సిపాలిటీలో రెండవ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడమంటే ఇది పురపాలక కార్మికులు, తాడిపత్రి పట్టణ ప్రజలు సాధించి పెట్టిన ఘనవిజయమన్నారు. 2019 నుండి 2021 వరకు ఎలాంటి అవార్డులు పొందని తాడిపత్రి మున్సిపాలిటీ జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందడమంటే మన కౌన్సిలర్ల విజయమమని అందుకే అవార్డులకు కారకులైన కార్మికులతో పాటు కౌన్సిలర్లను సన్మానించడం జరిగిందని ఆయన తెలియచేశారు.

## ర్యాలీని జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం



తాడిపత్రిటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో ఈ నెల 14వతేదీన జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చెన్నోళ్ల తిరుపాల్ కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో సోమవారం ఇందుకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, 41 ఏసిఆర్‌పిసి నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని, కౌంటర్ కేసులు కట్టకూడదని కోరుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ఎస్‌సి, ఎస్‌టి సంఘాలు కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ చిన్నపెద్దన్న, ఎస్‌సి, ఎస్‌టి ఫోరం అధ్యక్షులు నెరమెట్ల ఎల్లన్న, ఎంఆర్‌పిఎస్ పెనద్దరాజుచంద్ర, డివిఎంసి సభ్యులు పెద్దపుల్లయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు రామ్మోహన్, రమణ, శివుడు, వీరాంజనేయులు, ఓబులేసు, బుగ్గ శివ, బాలచంద్రుడు, కుళ్లాయప్ప, సివి రవి, పెద్దిరాజు, యర్రగుంటపల్లి వీరయ్య, రైటర్ బాబు, మెకానిక్ రామకృష్ణ, మందాల కంబగిరి, ఎస్‌సి ఎస్‌టి ఫోరం జిల్లా కార్యదర్శి మందల లక్కీరప్ప, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షున్ని కలిసిన జిల్లా కార్యదర్శి

బిసి సంఘం అధ్యక్షున్ని కలిసిన జిల్లా కార్యదర్శి రామనయాదవ్





పుట్లూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బిసి సంఘం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జిట్టా రామమోహన్‌యాదవ్‌ను ఆ సంఘం జిల్లా కార్యదర్శి బుసగాని రామనయాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, రవినాథ్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

04ATP03.qxd:04ATP03.qxd 04/10/22 10:46 PM Page 1



# గాయపడ్డ ఎంపిటిసిని పరామర్శించి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 03, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువు-1వ వార్డు ఎంపిటిసి సభ్యుడు కోల్‌కార్ రఫీ(గొడ్డాల్‌రఫీ)ని ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శ్రీసత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోమవారం ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి సంఘటన ఎలా జరిగిది, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ద్విచక్రవాహనం నందు లింగారెడ్డి పల్లికి వెళుతుండగా ఆటో వచ్చి గుద్దడంతో కుడికాలు, కుడిచెయ్యి విరిగిందని తెలియజేశారు. ఆయనను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సింగ్ విండో అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, వాల్మీకి శంకర్, పేయింటర్ గిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



గొడ్డాల్ రఫీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

# శ్రీ కనకదుర్గమ్మ దర్శనంలో గాలి జనార్దన్‌రెడ్డి

## - బళ్లారిలోనే ఉంటా..... సమయం వచ్చినప్పుడు బయటకు వస్తా

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి సోమవారంనాడు తన సతీమణి గాలి అరుణ, సోదరుడు స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డిలతో కలిసి సోమవారంనాడు శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి దేవీ దర్శనం పొందారు. ఇటీవలే తన కుమార్తె ప్రసవించిందని, బళ్లారిలో ఉంటున్నదని, బళ్లారికి వెళ్లేందుకు తనకు అనుమతి ఇవ్వాలంటూ తన న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టులో అభ్యర్థన పెట్టుకున్న గాలి జనార్ధన్‌రెడ్డికి కొన్ని షరతులతో బళ్లారికి వెళ్లేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అనుమతివ్వడంతో గాలి జనార్ధన్‌రెడ్డి సోమవారంనాడు నగరంలో ప్రత్యక్షమయ్యారు.

దుర్గమ్మ దేవస్థానంలో దర్శ నం అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, తాను బళ్లారిలోనే ఉంటున్నట్లు సమయం వచ్చినప్పుడు బయటకు వస్తానని, 14 నెలలుగా తన నివాసంలోనే ఉంటున్నట్లు నర్మగర్భంగా చెప్పారు. అక్రమ మైనింగ్, సరిహద్దుల చెరిపివేత ఆరోపణల నేపథ్యంలో అరెస్టు అయ్యి బెయిల్‌పై విడుదలయ్యాక బళ్లారిలో ఉండేందుకు తనకు సుప్రీంకోర్టు అనుమ తినిచ్చిందని, అయితే ఇందుకు సీబీఐ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వచ్చారని, సుప్రీంకోర్టుపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని, తన అభ్యర్థ నను పరిగణించి బళ్లారిలో ఉండేందుకు అనుమతినిచ్చిందని, తనపై గల కేసు విచారణను వేగవంతం చేయడం పట్ల మీడియా ప్రతినిధులు ప్రశ్నిం చగా విచారణ వేగవంతం చేయడం తనకు మంచిదేనని తెలిపిన ఆయ న, తనకు బళ్లారి కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉన్నాయని, నిర్దోషిగా కేసు నుం చి బయటపడతానని ధీమా వ్యక్తం చేశారు. తనపై కేసు నమోదై 11 సంవ త్స రాలు గడిచిందని, సీబీఐ వారే కేసును త్వరగా విచారణ జరప కుండా ఆల స్యం చేస్తూ వచ్చారని, ఇందులో తన తప్పు ఏమీ లేదని, మూడు, నాలుగు నెలల్లో తన కేసును పరిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయ మూర్తికి విన్నవించినట్లు గాలి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో బుడా అధ్యక్షుడు ఎస్. మారుతి ప్రసాద్, మాజీ బుడా అధ్యక్షుడు పి.పాలన్న తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో సతీసమేతంగా దర్శనం చేసుకుంటున్న మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి

# కుంటమంజ హత్య కేసులో ఏడుగురి అరెస్ట్

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; నగరంలోని రేడియోపార్కు అయ్యప్పదేవస్థానం వద్ద సెప్టెంబర్ 25వ తేదీన రాత్రి 2 గంటల సమయంలో జరిగిన కుంటమంజ(43) హత్య కేసుకు సంబంధించి కౌల్‌బజార్ స్టేషన్ పోలీసులు ఏడు మంది నిందితుల్ని అరెస్టు చేశారు. జిల్లా ఏఎస్పీ సైదులు అడావత్ ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. కౌల్‌బజార్ సీఐ కె.బి.వాసుకుమార్, పీఎస్ఐ అమీత తదితర సిబ్బంది హత్య కేసులో నిందితుల్ని గాలించి అరెస్టు చేయడంలో సఫలీకృతులయ్యారు. హుసేని అలియాస్ లక్ష్మణ్(29), భాస్కర్(27), సంతోష్‌కుమార్(26), సర్వర్(36), ఇలియాస్(28), ప్రభాకర్(30), రఘు(28)లను నిందితులుగా పోలీసులు చేర్చారు. హతుడు మంజునాథ్, ఇలియాస్‌లు చౌకడిపోల బియ్యాన్ని సేకరిం చి అక్రమంగా రవాణా చేసే వ్యాపారంలో తేడా రావడంతో ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్ష్యలు తలెత్తి ఇలియాస్ మంజునాథ్ హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. భాస్కర్‌ను కలిసిన ఇలియాస్ మంజునాథ్‌ను ఎలాగైనా హత్య చేయాలని, అందుకు డబ్బు ఇస్తానని చెప్పడంతో భాస్కర్ సర్వర్, సంతోష్, అనిల్, హుసేనిలను కలిసి మంజునాథ్ హత్యకు స్కెచ్ వేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 28న తెల్లవారుజామున 2 గంటల సమయంలో ముందుగానే చేరుకున్న నిందితులు అనిల్, హుసేనిలు మంజునాథ్ వస్తుండడాన్ని గమనించి అతడిపై మారుణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. నిందితుల నుంచి రెండు పల్సర్ మోటార్ బైకులు, ఏడు మొబైల్ ఫోన్‌లు, హత్యకు వినియోగించిన కొడవళ్లు స్వాధీన పరుచుకుని నిందితుల్ని కోర్టు కస్టడీకి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఈ ఘటన సంచలనం రేపింది.



హత్య కేసు నిందితుల్ని అదుపులోకి తీసుకొన్న కౌల్‌బజార్ పోలీసులు

# దీక్షాభూమి యాత్రను ప్రారంభించిన మంత్రి శ్రీరాములు



అంబేడ్కర్ దీక్షా భూమి యాత్రను ప్రారంభిస్తున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేడ్కర్ బౌద్ధమతం స్వీకరించిన ప్రాంతమైన నాగ్‌పూర్‌కు బళ్లారి నుంచి ఎంపిక చేసిన 120 మంది బస్సు యాత్రను జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు ప్రారంభించారు. జిల్లా పంచాయతీ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖల సంయుక్తాధ్వర్యంలో దళితుల దీక్షాభూమి యాత్రకు వెళ్తున్నట్లు, ఈనెల 6వ తేదీన వీరంతా నాగ్‌పూర్‌కు చేరుతారని, అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు దీక్షాభూమిలో పాల్గొని దళిత సోదరులు అవగాహన చేసుకోవాలని, అదేవిధంగా అక్కడి నుంచి వచ్చిన తర్వాత దళితులకు దీక్షాభూమి ప్రాధాన్యత విశేషాలను తోటి ప్రజలకు వివరించాలని యాత్రకు వెళ్తున్న దళిత సోదరులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో సాంఘిక సంక్షేమశాఖకు చెందిన అధికారిని షఫీనా, మాజీ ఎంపీ జె.శాంత, బీజేపీ నాయకులు గురులింగన్నగౌడ, ఉమేష్, దళిత నాయకులు పాల్గొన్నారు.

# బళ్లారి జిల్లా నూతన ఎస్పీగా రంజిత్‌కుమార్ బండారు

బళ్లారి, అక్టోబర్03, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లా నూతన ఎస్పీగా రంజిత్ కుమార్ బండారును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారంనాడు ఆదేశా లు జారీ చేసింది. ప్రస్తుతం ఎస్పీగా ఉన్న సైదులుఅడావత్‌ను ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీగా బదిలీ అయ్యారు. నూతన ఎస్పీ రంజిత్‌కుమార్ బళ్లారికి బదిలీ అయ్యే ముందు ఇంటెలిజెన్సీ, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విభాగం ఎస్పీగా ఉన్నట్లు, మంగళూరుతో పాటు వివిధచోట్ల విధులు నిర్వర్తించినట్లు సమాచారం. రంజిత్‌కుమార్ 2017 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా కర్ణాటక కేడర్‌లో చేరినట్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రంజిత్‌కుమార్ బళ్లారి ఎస్పీగా రావడం విశేషం.



బళ్లారి జిల్లా నూతన ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి



ప్రమాద వశాత్తు మరణించిన బాలరాజు

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

పట్టణంలో ఓ చికెన్ సెంటర్‌రో పనిచేస్తున్న ఇ.బాలరాజు అనే యువకుడు సోమవారం ప్రమాద వశాత్తు మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య అనంత, కూతురు రమ్య, కుమారుడు భాను ప్రకాష్ ఉన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రమాద వశాత్తు మరణించడంతో కుటుంబం మొత్తం రోడ్డున పడ్డారు. గత సంవత్సరం మృతుని తండ్రి రంగన్న కరోనాతో మరణించాడు. ఇప్పుడు కుటుంబానికి ఆసరా లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# శ్రీ మహిషాశుర మర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఆత్మకూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమ వారం పి,యాలేరులో దుర్గామాతాశ్రీ మహిషా శుర మర్ధినిగా అలంకారించారు. ఉదయం ఆశ్వీయుజ శుద్ధ నవమి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, సాయంత్ర ం శ్రీ మహిషాశుర మర్ధిని పూజ,లలిత సహ స్రనామ కుంకుమార్చన నిర్వ హించారు.అమ్మవారిని భక్తులు దర్శిం చు కొని,మొక్కులు తీర్చుకున్నారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న దానం నిర్వహించారు.



శ్రీ మహిషాశుర మర్ధినిగా భక్తులకు దర్శినమిచ్చిన దుర్గాదేవి

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

ఆత్మకూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం గుర్తు తెలియని మహిళ మృతి చెందినదని స్థానిక యస్ఐ శ్రీనివాసులు తెలయజేశారు.ఆయన తెలిపిన వివరాలు మేరకు పంపనూరులో రాత్రి రోడ్డు దాటుతూ ఉండగా ఆర్టీసీ బస్సు ఢీకొన డంతో తీవ్రం గా గాయపడిన ఆమెను 108 ద్వారా చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించి నదని తెలిపారు.ఆమె వివరాలు తెలిసినవారు 9440901 858 నెంబ రుకు ఫోన్‌చేసి తెలియజేయాలని కోరారు.కేసు నమోదు చేసుకొని దర్యాస్తు చేస్తామన్నారు.



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

# .ప్రజాధనం దోపిడి అజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన

## - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

.ప్రజాధనం దోపిడి అజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాయని, నిత్యావ సరాల ధరల పెంపుతో దిక్కుతోచని స్థితిలో రాష్ట్ర ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఇండో నేషియాలో ఫుడ్ బాల్ మ్యాచ్ జరిగిన నేపథ్యంలో ఇరుజట్ల మధ్య ఏర్పడిన ఘర్షణ సందర్భంగా తొక్కిసలాట, టియర్ గ్యాస్ వదలడంతో ప్రాణాలు కోల్పోయిన 127 మంది మృతుల పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజారెడ్డి సంతాపం తీర్మాణ్నాన్ని ప్రవేశ పెట్టారు. దీంతో పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ మృతుల ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి 18 వరకు విజయవాడలో 5 రోజుల పాటు జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహాసభలను పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపక్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మంది కమ్యునిస్టు అగ్రనేతలు సైతం హాజరవు తారన్నారు. ప్రధాని మోదీ, సీఎం జగ న్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవ్చేడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, సంజీవప్ప, రంగయ్య, కేశిరెడ్డి, రామకృష్ణ, లింగమయ్య, నాగార్జున, పెద్దయ్య, వీరభద్రస్వామి, రమణ, నాగరాజు, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, చిరంజీవి, మల్లికార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# అనంతపురం జిల్లా కురువ సంఘం సమావేశం

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం కనకదాస కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బోరం పల్లి ఆంజినేయులుకు అనంతపురం జిల్లా కురువ సంఘం, జిల్లా కురువ ఉపాధ్యాయుల సంఘం, జిల్లా కురువ ఉద్యోగుల సంఘం, జిల్లా కురువ యువజన సంఘం, జిల్లా కురువ మహిళా సంఘం, సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. అందులో భా గంగా కురువ సంఘం జిల్లా గౌరవా ధ్యక్షులు నెమలివరం ఈశ్వరయ్య, అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు మట్లాడుతూ.. అందరూ కలిసికట్టుగా పోరాడి మన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిం చుకుం దా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నెమలివరం ఈశ్వర య్య, ప్రధాన కార్యదర్శి బిల్లే శివబాల, ఎమ్మెల్సీ అభ్యర్థి బోరంపల్లి ఆంజినే యులు, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రాముడు, కనకదాస కళ్యా ణమండం అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, యువజన సంఘం అధ్యక్షుడు బిల్లే లింగప్రసాద్, సలహా దారులు నారాయణ, వెంకటేషులు కక్క లపల్లి శ్రీనివాసులు, గవ్వల లోకనాథ్, కోటి మల్లేష్, వలిగొండ రామకృష్ణ, బిల్లే ఆదినా రాయణ, ట్రెజరర్ నాగన్న, ఉపాధ్యక్షుడు పిడుగు కృష్ణమూర్తి, బ్రహ్మానంద, వన్నూరుస్వామి, బిల్లే బాలకృష్ణ, కాశీ, కమ్మన్న, యూత్ ప్రెసిడెంట్ నాగరా జు, కాటమయ్య, ఆర్వేటి రాము, అయ్యన్న, శివరుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కురువ సంఘం జిల్లా నాయకులు



కురువ సంఘం నాయకులు

# శింగనమల మండల సర్వేయర్‌పై వచ్చిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం - ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.హెచ్.రామచంద్ర

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

శింగనమల సర్వేయర్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు బలహీన వర్గాలకు చెందిన వి.గోవిందరాజులుపై అదే మండలంలో ఆనందరావుపేట వాసి సంజప్ప తన అక్రమమైన ఆస్తిని సక్రమం చేయలేదని సర్వేయర్‌కు ఎలాంటి సంబంధం లేని విషయంలో నేను డబ్బులు ఇచ్చినా నా పని చేయలేదని బ్లాక్‌మెయిల్ చేసి యూట్యూబ్ ఛానెళ్లలో వైరల్ చేసి ఆనందరావు పేట సంజప్ప చేసిన ఆరోపణ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మా వర్గాల ఉద్యోగులపై చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, నీతి నిజాయితీగా పనిచేస్తున్న శింగనమల సర్వేవర్ వి.గోవిందరాజులుకు అండగా ఈ సంఘం ఉంటుందని ఇలాంటివి పునరావృతమైతే తగిన విధంగా బుద్ధి చెబుతామని తప్పుడు ఆరోపణలు చేసిన ఆనందరావుపేట సంజప్ప వారిని ప్రలోభ పెట్టిన అగ్రకు లాలకు చెందిన వ్యక్తులకు భ యపడేది లేదని, వాటిని సమ ర్థవంతంగా తిప్పికొడతారని నాయకులు అన్నారు. ఇలాంటి పు నరావృతం అయితే మా ఉద్యో గులను కాపాడం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు వలకొండ రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ. గోవిందు, జిల్లా గౌరవ అధ్యక్షులు కోటి మల్లేష్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పుట్లూరు సుధాకర్, వి.గోవిందరాజులు, రాయలసీమ ఉపాధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా ట్రెజరీ భైరవ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఇఎఫ్ నాయకులు

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

దేవి శరన్నవరాత్రులు సందర్భ ంగా కమలానగర్‌లో మిత్రుల సహకారం ఉత్స వాన్ని ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో 8వ రోజు సందర్భంగా అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో భక్తాదులు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులందరూ హాజ రయ్యారు. వారిలో బుగ్గయ్యచౌదరి జేఎల్ మురళీధర్, రాయల్‌మురళీ, మాల్యవంతం విజ య్‌కుమార్, కృష్ణకుమార్, మణికంఠబాబు, డిష్ ప్రకాష్, భవాని రవి కుమా ర్, గల్లా పహర్షి, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, బిజెపి లలిత కుమార్, చెక్క నాగేంద్ర, దుర్గా దేవి మండల కార్యనిర్వహకులు సాయి సంపతటింకు చెక్క గిరీష్‌కు మార్‌నాయుడు, చెక్క చంద్ర, నాయుడు శరత్, సాగర్, వినోద్‌తోపాటు మాధవ్ యాదవ్, బోయ నాగరాజు, నంబూరి రమణ, బాలాజీ చిత్రాల శ్రీకాంత్, ఆకుల రాఘవేంద్ర, ఆకుల ప్రసాద్, అనిల్, లక్ష్మినాయనమ్మ, వడ్డే భవాని నూర్జహాన్, చల్లా ఉమా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబ్దుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తోపుదుర్తి



అబ్దుల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కనగానపల్లి మండలం మామి ళ్లపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ రెండు రోజుల క్రితం అనారోగ్య ంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అబ్దుల్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుం బ సభ్యులకు 1.2 లక్షల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందిం చారు. అనంతరం అబ్దుల్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# ఇంటర్నేషనల్ కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదికకు స్థానం

## - కత్తి మండల ప్రతాప్‌కు అభినందనలు

అంనతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగు సాహిత్య చరిత్రలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన శతాధిక జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఇంటర్నేషనల్ కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పట్ల శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, జిల్లా శాఖ నాయకులు ఇ.గోపాలకృష్ణ, టివి.రెడ్డి, దాదిగిరి నరేష్, ఎస్కేయూ శాఖ అధ్యక్షులు డాక్టర్ బత్తల అశోక్‌కుమార్,జిల్లా యువజన కమిటీ నాయకులు వడ్డి సుధాకర్, అశోక్, అనిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జా తీ య చైర్మన్, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అత్యున్నతమైన, ప్రతి భావంతమైన సాహిత్య సేవలను ప్రత్యేకంగా అభినందించారు.



డాక్టర్ కత్తిమండ ప్రతాప్

# పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ వరలక్ష్మి

ఆత్మకూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీ సర్పంచ్ వరలక్ష్మి పంచాయితీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ దసరా పండుగ పురస్కారించుకొని, ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పంచాయితీ సిబ్బందికి ఒకజత వస్త్రాలు, ఆయిల్, సబ్బులు,అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు వెంకటరాముడు,లక్ష్మి నారాయణరెడ్డి, గూలి కొండారెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు శైలజ,శిరీష ,జూనియర్ అసిస్టెంట్ వాణి, పంచాయితీ ఉద్యోగులు, పారిశుద్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్య కార్మికులకు బట్టలు పంచిన సర్పంచ్

# శ్రీ మలోహోబుల లక్ష్మినరసింహాస్వామి హుండీ లెక్కింపు

ఆత్మకూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు సమీపాన గల కొండపై వెలసిన శ్రీ మలో హోబుల లక్ష్మినరసింహా స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహిస్తామని ఆలయం ఈ,ఓ నరసింహారెడ్డి సోమవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన స్వామి వారి హుండీ లెక్కింపు జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ మలోబులరెడ్డి పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మి నరసింహా స్వామి మూల విరాట్